ఘనంగా రంజాన్ వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ముస్లింలు గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో నెలరోజుల పాటు ఉపవాసం దీక్ష చేసి విరమించారు. మసీదులతోపాటు గ్రామాలలోని ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందువులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. హిందూ, ముస్లింలు కలిసి మెలిసి ఉండాలన్నారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరిషరీఫ్ దర్గాలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మత గురువులు అల్లా సందేశాన్ని చదివి వినిపించారు.


జమ్మికుంట: బిజిగిరిషరీఫ్ ఈద్గాలో సందేశాన్ని వినిపిస్తున్న మత గురువు


చొప్పదండిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


రామడుగులో..


రామడుగులో శుభాకాంక్షలు తెలుపుతున్న సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు


గన్నేరువరం: మైలారంలో..


హుజూరాబాద్: శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రణవ్


శుభాకాంక్షలు తెలుపుతున్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు


శంకరపట్నంలో...


ఇల్లందకుంటలో..


తిమ్మాపూర్: మన్నెంపల్లిలో...


మానకొండూర్: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ


తిమ్మాపూర్: చిగురుమామిడి మండల కేంద్రంలో...

పండుగల విశిష్టత వివరించాలి


శంకరపట్నం: మాట్లాడుతున్న పండితులు


శంకరపట్నం: కార్యక్రమానికి హాజరైన భక్తులు

చొప్పదండి: హిందూ పండుగల విశిష్టతను భావితరాలకు తెలియజేయాలని బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ కన్నం శంకర్ కోరారు. పట్టణంలో గురువారం విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్ బలోపేతానికి ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు సిద్దిపేటలో జరిగి శిక్షణా తరగతుల్లో ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొని రాష్ట్ర బాధ్యుల సందేశాలను వినాలని కోరారు. ఈసందర్భంగా ఆత్మరక్షణ కోసం కర్రసాము, నాన్ చాక్ వంటి విద్యలు నేర్పుతామని తెలిపారు. వీహెచ్‌పీ మండలశాఖ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, కార్యదర్శి మొలుమూరి రమేశ్, సిరిపురం రమేశ్, దండె మహేశ్, దూస రాము, చిల్ల శ్రవణ్, జిట్ట కుమార్, అనూష్, సంపత్, అజయ్, అఖిల్, సిద్దార్థ్ పాల్గొన్నారు.


చొప్పదండి: మాట్లాడుతున్న బజరంగ్‌దళ్ సంయోజక్ శంకర్

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం బ్రహ్మవిద్యాశ్రమంలో గురువారం శ్రీరామతారకరామ కోటి జపయజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. పీఠాధిపతులు పరిపూర్ణాందగిరిస్వామి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, ప్రవచనాలు చేశారు. ఈకార్యక్రమంలో తణుకు ఓంకారం, స్వాములు, భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని శ్రీభగవద్గీత జ్ఞాన మందిర్‌లో చిత్తూరు జిల్లా జాశ ఆశ్రమం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామివారు 13న సాయంత్రం, 14న ఉదయం గీతా ప్రవచనం కార్యక్రమం చేపడతారని పట్టణ ప్రజలు, భక్తులు విజయవంతం చేయాలని జ్ఞాన మందిర్ కమిటీ సభ్యులు గురువారం ప్రకటనలో తెలిపారు. స్వామివారి గీతా ప్రవచనం, ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో గీతా మందిర్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలేకు ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మేధావి, సంఘ సంస్కర్త, మహాత్ముడిగా జననీరాజనాలు అందుకున్న జ్యోతిరావుపూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అణగారిన, అట్టడుగు వర్గాలకు అక్షర దీపంగా వెలిగిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని పలువురు నాయకులు కొనియాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణతో పాటు సామాజిక సంస్కరణకు విశేషంగా కృషి చేశారని స్మరించుకున్నారు. జయంతోత్సవ కమిటీ సభ్యులు, దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించగా ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీలు, సంఘాల, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మానకొండూర్‌లో పూలే జయంతి వేడుకలు


తిమ్మాపూర్: చిగురుమామిడి మండలం ఉల్లంపల్లిలో...


హుజూరాబాద్: జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు


జమ్మికుంట: పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న వొడితెల ప్రణవ్, నాయకులు


ఇల్లందకుంట: పూలే జయంతి నిర్వహిస్తున్న బీసీ సంఘం నాయకులు


గంగాధర: నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


చొప్పదండి: నివాళి అర్పిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు


తిమ్మాపూర్ మండల కేంద్రంలో...


రామడుగు: గోపాల్‌రావుపేటలో నివాళి అర్పిస్తున్న నాయకులు


శంకరపట్నంలో నివాళి అర్పిస్తున్న ముదిరాజులు


సైదాపూర్ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి

క్లుప్తంగా

సన్మానం


రాజగోపాల్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామడుగు: రామడుగు ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్న వైస్ ఎంపీపీ పూరెల్ల రాజగోపాల్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, సుధాకర్, గట్టయ్య, వెంకటేశ్, మనోజ్, సంపత్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, అనంతరెడ్డి, కాంతయ్య, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా బంద్



హుజూరాబాద్: పట్టణంలో 13న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా రెండు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, హుజూరాబాద్ పట్టణంతో పాటు బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



శంకరపట్నం: మండలంలోని తాడికల్ సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం సీఈవో వీరస్వామి ప్రారంభించారు. తాడికల్, కేశవపట్నం, వన్నారం, ఎరడపల్లి గ్రామాలలో సెంటర్లు ప్రారంభించామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

హుజూరాబాద్: మండలంలోని కందుగుల గ్రామంలో ఇటీవల మృతిచెందినవారి కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ గురువారం పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. అలాగే హుజూరాబాద్ మున్సిపల్ పరిధి బోర్నపల్లిలో ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందిన విద్యార్థుల కుటుంబ సభ్యులను ప్రణవ్ పరామర్శించారు.

పైపులైన్ లీకేజీకి మరమ్మతు



సాక్షి స్పందన

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్‌లో గురువారం పైపులైన్ లీకేజీకి మరమ్మతు చేపట్టారు. పైపులైన్‌ల లీకేజీపై 'సాక్షి'లో మంగళవారం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు గ్రామంలో లీకేజీలను అరికట్టారు.

దారి మూసివేత



మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రాంగణంలో ఓవర్గం వారు అక్రమంగా రోడ్డు నిర్మించారు. దీనిపై 'సాక్షి'లో 'ఆర్టీసీ ప్రాంగణంలో అక్రమ నిర్మాణం' కథనం ప్రచురితమైంది. కథనానికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. దారి మధ్యలో కందకం తవ్వి వాహనాలు వెళ్లకుండా, ప్రజలు నడవకుండా తోవను మూసివేయించారు.

చెరువు, కుంటలు వెలవెలబోతున్నాయి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాయకులు

గంగాధర: కేసీఆర్ పాలనలో పంటపొలాలు కళకళలాడాయి, జీవనదిలా ఉన్న వరదకాలువ, మత్తడి దూకిన చెరువు, కుంటలు ప్రస్తుతం నీళ్ల లేక వెలవెలబోతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కరువును తీసుకొచ్చిందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని మధురానగర్ బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. అబద్ధాలతో అందలమెక్కిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లడిగే హక్కులేదన్నారు. కాంగ్రెస్ దొంగ హామీలను ప్రజలు గమనిస్తున్నారని, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఏమైందని, రుణమాఫీ అమలు కాలేదని విమర్శించారు. క్వింటాల్‌కు రూ.ఐదువందల బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను తరలించాలి

కరీంనగర్: నగర ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న డంపింగ్ యార్డును వెంటనే తరలించాలని సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కాలిపోయి దట్టమైన పొగ వస్తున్న డంపింగ్ యార్డ్‌ను సందర్శించి మాట్లాడారు. ఏటా వేసవిలో డంపింగ్‌యార్డు తగలబడి దట్టమైన పొగ వ్యాపించి నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు, మేయర్ శాశ్వత పరిష్కారం చూపించకపోవడం సిగ్గుచేటని తెలిపారు. కేవలం కాలిపోయి పొగ వస్తున్నప్పుడు తూతూమంత్రంగా పర్యటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. శాశ్వతంగా తరలించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తడిసినప్పుడు దుర్వాసన, వేసవిలో కాలిపోయి పొగతో ఆటోనగర్, అల్గునూర్, హౌసింగ్‌బోర్డుకాలనీ, కోతిరాంపూర్, కట్టరాంపూర్, భగత్‌నగర్, పాతబజార్‌కాలనీవాసులు ఊపిరాడక అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. పక్కనే కోట్లాది రూపాయలు వెచ్చించి తడి చెత్త, పొడి చెత్తతో కంపోస్ట్ తయారు చేస్తామని షెడ్లు నిర్మించి నిరుపయోగంగా వదిలేశారని తెలిపారు. ఇప్పటికైనా నగర మేయర్ స్పందించి వెంటనే డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు పున్నం రవి, జి.తిరుపతి, కొంపెల్లి సాగర్, నాయకులు కోనేటి నాగమణి, ఆర్.శ్రీనివాస్, కనకరాజు, చెలికాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఎన్నికల బరిలో ధర్మ సమాజ్ పార్టీ

కరీంనగర్: కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల బరిలో ధర్మ సమాజ్ పార్టీ నిలుస్తుందని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ తెలిపారు. గురువారం కరీంనగర్‌లోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పూలే, అంబేడ్కర్, కాన్షీరాంల ఆశయాల కోసం పోరాటం కొనసాగించే ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్‌లో ఉన్న 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ధర్మసమాజ్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు జంగం సాధన, ప్రధాన కార్యదర్శి తల్లా నరేశ్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లా కోశాధికారి ఆరెల్లి బాబు, సదానందం అనిల్, శివాజీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీకాంత్, సాధన, నరేశ్